## జనసేన సభ్యత్వ నమోదుకు విశేష స్పందన

విశాలాంధ్ర-మంగళగిరి : మంగళగిరి నియోజకవర్గంలో జనసేన పార్టీ కొత్త సభ్యత్వాల నమోదు కార్యక్రమం జోరుగా సాగుతోంది. ఈ కార్యక్రమానికి విశేష స్పందన లభిస్తోంది. ఆ పార్టీ మంగళగిరి నియోజకవర్గ ఇన్‌చార్జ్ చిల్లపల్లి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో పట్టణంలోని జనసేన పార్టీ కార్యాలయం ఎదుట, కొత్త బస్టాండ్ సెంటర్, అంబేద్కర్ సెంటర్లలో మూడు సభ్యత్వ నమోదు కార్యక్రమ శిబిరాలను ఏర్పాటు చేశారు. అంబేద్కర్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన సభ్యత్వ నమోదు శిబిరంలో చిల్లపల్లి శ్రీనివాసరావు పాల్గొన్నారు. పార్టీ సభ్యత్వం పొందిన వారికి చేకూరే లబ్ధిని వివరించారు. ఐదు లక్షల ప్రమాద బీమా, శాశ్వత అంగవైకల్యానికి రెండు లక్షలు, స్వల్ప అంగవైకల్యానికి రూ.50 వేలు అందజేస్తున్నట్లు చెప్పారు. జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ గొప్ప సిద్ధాంతాలతో పార్టీని స్థాపించి ముందుకు వెళ్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంటీఎంసీ జనసేన పార్టీ అధ్యక్షులు మునగపాటి వెంకటమారుతిరావు, చేనేత విభాగం రాష్ట్ర కార్యదర్శి జంజనం వెంకట సాంబశివరావు, జొన్నాథుల పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## నీటి మడుగులో గంబుషియా చేపలు విడుదల

విశాలాంధ్ర-తాడేపల్లి : జూలై నెల డెంగీ నివారణ మాసోత్సవాలు నిర్వహించుటలో భాగంగా డ్రైవర్స్ కాలనీ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఉన్న దోమల పెంపుదలకు వీలుగా ఉన్న నీటి మడుగులలో దోమల లార్వాలను అంటే దోమల పిల్లలను తినే గంబుషియా అను చేపలను గురువారం అధికారులు విడుదల చేశారు. ఈ చేపలు దోమలు నీటిలో పెట్టిన గుడ్ల నుంచి వచ్చిన దోమల పిల్ల లను తిని వేయడం ద్వారా మనుషులకు మలేరియా డెంగీ, మెదడువాపు, బోద కాలు, చికెన్ గునియా తదితర వ్యాధుల నుంచి కాపాడటం జరుగు తుందని అధికారులు తెలిపారు. ఈ గంబుషియా చేపలు దోమల పిల్లలను తినడం ద్వారా దోమల పెంపుదల ఆగి మానవుల ఆరోగ్యం కాపాడటంలో ఉపయోగం ఉంటుందని తాడేపల్లి పట్టణ ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ మానస తెలిపారు. మంగళగిరి మలేరియా సబ్ యూనిట్ అధికారి శ్రీమన్నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్డీయే కూటమి నేతలు పాలాభిషేకం

విశాలాంధ్ర-తాడేపల్లి : అమరావతి రాజధానికి కేంద్ర బడ్జెట్‌లో రూ.15 వేల కోట్లు నిధులు కేటాయించడం, రూ.9151 కోట్లు రైల్వే శాఖకు కేటాయించినం దుకు ప్రధాని మోదీకి కృతజ్ఞతలు తెలుపుతూ రాష్ట్రానికి నిధులు తీసుకువచ్చిన సీఎం చంద్రబాబు, పవన్ కళ్యాణ్ చిత్రపటాలకు పాలాభి షేకం చేశారు. ఈ సందర్భంగా కూటమి నేతలు మాట్లాడుతూ ఎన్డీయే కూటమి మొదటి నుంచి అమరావతి రాజధానికి కట్టుబడి ఉందన్నారు. రాష్ట్రానికి నిధులు తీసుకురావడంలో సీఎం చంద్ర బాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అలానే బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురంధేశ్వరి ఎంతో కృషి చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పట్టణ అధ్యక్షులు తంకాసాల ఈశ్వర్ నాయుడు, బీజేపీ పట్టణ ప్రధాన కార్యదర్శి సురేష్ కుమార్, బీజేపీ రాష్ట్ర ఎస్సీ సెల్ జనరల్ సెక్రటరీ అనుమోలు వంశీకృష్ణ, పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వీఆర్వో మృతి

విశాలాంధ్ర-తాడేపల్లి : తాడేపల్లి పట్టణం కృష్ణ మందిరం వద్ద గల 12వ సచివాలయంలో విధులు నిర్వహిస్తున్న వీఆర్వో ప్రవీణ్(36) గుడివాడ-మచిలీపట్నం రోడ్డులో జరిగిన రోడ్డు ప్రమాదంలో గుర్తు తెలియని వాహనం ఢీకొట్టడంతో మృతి చెందారు. ప్రవీణ్ స్వగ్రామం తుళ్లూరు మండలం మందడం. ప్రవీణ్‌కు గత సంవత్సరం మే నెలలో వివాహం జరిగింది. ప్రవీణ్ వీఆర్వోగా భాధ్యతలు నిర్వహిస్తూ ఈ ప్రాంత ప్రజల మన్ననలు పొందారు. ప్రవీణ్ మృతితో కుటుంబ సభ్యులు, తాడేపల్లి సచివాలయ సిబ్బంది విషాదంలో మునిగిపోయారు.

## దోమలు నివారించండి

విశాలాంధ్ర-మంగళగిరి : దోమలను నిర్మూలించేం దుకు ప్రభుత్వం అనేక చర్యలు చేపట్టిందని ఆంధ్రప్రదేశ్ అడిషనల్ డైరెక్టర్ డాక్టర్ సుబ్రహ్మణ్యే శ్వరి అన్నారు. గురువారం మంగళగిరి పట్టణంలోని చిన్న కోనేరులో డెంగ్యూ మాసోత్సవాలలో భాగంగా నీటి నిల్వలో ఉన్న ప్రాంతంలో గంబుషియా చేపలను వదిలారు. రెండు లక్షల చేపలను వదలడం జరిగింది. దీనివలన నీటి నిల్వలో ఉన్న దోమల ఉత్పత్తిని నిర్మిలించడం జరుగుతుందని సుబ్రహ్మణ్యేశ్వరి అన్నారు. ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కార్పొరేషన్, స్థానిక మలేరియా యూనిట్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో జిల్లా ఆరోగ్యాధికారి డాక్టర్ విజయలక్ష్మి, జిల్లా మలేరి యా అధికారి సుబ్బ రాయణం, సూపర్‌వైజర్ ఎం.సాగర్, నరసింహమూర్తి పాల్గొన్నారు.

## పారిశుద్ధ్యంపై స్పెషల్ డ్రైవ్

విశాలాంధ్ర-మంగళగిరి : మంత్రి నారా లోకేష్ ఆదేశాలతో మంగళగిరిలో గురువారం కూడా పారిశు ధ్యంపై స్పెషల్ డ్రైవ్ కొనసాగింది. మంగళగిరి ఆల్ఫా సెంటర్ రుచి దాబా వద్ద టిడ్కో క్రాస్, కూరగాయల మార్కెట్ వద్ద కాలువలో పేరుకుపోయిన వ్యర్థాలను, చెత్తను, కాలువలో పూడికతీత పనులు క్రేన్ సహాయంతో ఎంటీఎంసీ సిబ్బంది తొలగిస్తున్నారు. స్పెషల్ డ్రైవ్‌ను అసిస్టెంట్ కమిషనర్ వీఎం లక్ష్మీపతిరావు పర్యవేక్షించారు.


**కోర్టు ప్రకటన**

**In the Court of the Principal Junior Civil judge at Vijayawada**
**O.S No: 923/2023**
**Between:-**
**Karnataka BankLtd, Bhavanipuram Branch, Vijayawada-12.**
**......Plaintiff**
**VS**
**1) Kunapuli Subrahmanya sarma, S/o Satynarayana Sarma,**
**2) Kunapuli Kameswari W/o Subrahmanya Sarma,D.No: 3-208, Siripuram, Guntur Dt. Pin-522401**
**...... Defendants**

పై నెంబరు దావా యందు ప్రతివాదులకు దావా నమన్లు అందజేయు నిమిత్తం ది.12-08-2024వ తేదికి వాయిదా అయివున్నది. కనుక సదరు వాయిదా రోజు ఉదయం 10.30ని॥లకు పైకోర్టు వారి ఎదుట హాజరై ఏమైన ఆక్షేపణలు వున్నయెడల తెలుపు కొనవలెను. లేనియెడల పరోక్షమున విచారించి తీర్మానించెదరని యిందు మూలంగా తెలియజేయడమైనది.

(శ్రీకోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా తేది 12-08-2024
ఇట్లు:- వలివేటి లక్ష్మీనారాయణ
యం.మల్లిఖార్జున రెడ్డి
వాదితరుపు న్యాయవాదులు,
గవర్నరుపేట, విజయవాడ-2


# హాస్టల్లో సమస్యలు పరిష్కరించాలి

విశాలాంధ్ర-మంగళగిరి : మంగళగిరి నియోజక వర్గంలోని హాస్టల్లో సమస్యలు తెలుసు కోవడానికి హాస్టల్ నిద్ర చేపట్టినట్లు ఏఐఎస్ఎఫ్ కో-కన్వీనర్ మత్తే అభిషేక్ తెలిపారు. ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సమితి పిలుపుమేరకు నియోజకవర్గంలోని ప్రభుత్వ హాస్టల్‌ను బుధవారం రాత్రి సందర్శించి సమస్యలను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. నియో జకవర్గ పరిధిలోని పలు హాస్టళ్ళను సందర్శించి హాస్టల్‌లో నిద్ర కార్యక్ర మాన్ని నిర్వహించి విద్యార్థులు నుంచి పలు సమస్యలను తెలుసుకు న్నారు. అభిషేక్ మాట్లాడుతూ సాంఘిక సంక్షేమ హాస్టల్లో చదువుతున్న విద్యార్థులకు నాణ్యమైన సరుకు లతో కూడిన భోజనం అందించాలని, అలాగే వసతి గృహాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రత వాతావరణంలో ఉంచాలని, విద్యార్థులకు సౌకర్యవంతమైన సదుపాయాలను కల్పించా లని ఏఐఎస్ఎఫ్ నియోజక వర్గ కో-కన్వీనర్ మత్తె అభిషేక్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పట్టణ అధ్యక్షుడు ఆళ్ళమూడి హానోక్ బాబు, దాసరి అజయ్, గోపి, సంజయ్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం చంద్రబాబు పరిపాలనలోనే రాష్ట్రానికి నిధులు

- జిల్లా తెలుగు యువత అద్యక్షులు సాయికృష్ణ

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు పరిపాలన దక్షత, సమర్థత వల్లనే కేంద్రం నుండి ఏపీకి భారీ నిధులు వచ్చాయని, నెలరోజుల కూటమి పాలనలో ప్రజలంతా భయాలు వీడి సుఖశాంతులతో ఉంటె ఓర్వాలేక ఢిల్లీలో ఫేక్ ప్రచారాలతో జగన్ పరిశ్ర మలు రాకుండా చేయాలని బురద జల్లుతూ అభివృద్ధి నిరోధకుడిగా మారారని గుంటూరు జిల్లా తెలుగుయువత అధ్యక్షులు రావిపాటి సాయి కృష్ణ ఆగ్రహం వ్యక్తం చేసారు. స్థానిక జిల్లా టీడీపీ కార్యాలయంలో గురువారం జరిగిన విలేకరుల సమావేశంలో సాయికృష్ణ మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కోరిన 7 అంశాలలో 6 అంశాలకు ప్రాధాన్యతనిస్తూ ఆర్థిక మంత్రి బడ్జెట్ కేటా యించడాన్ని స్వాగతిసు న్నామని అన్నారు. టీడీపీ, జనసేన, బీజేపీ కూటమితో చంద్రబాబు నాయుడు సమర్ధవంతమైన నాయకత్వంతో గత పదేళ్లలో రాష్ట్రానికి గతంలో ఎన్నడూ లేనన్ని నిధులు ఈ సారి కేటాయిం చారన్నారు. రైల్వే బడ్జెట్‌లో ఆంధ్రప్రదేశ్‌కు ఈ ఏడాది రూ.9,151 కోట్లని రైల్వే శాఖ కేటాయించడం కూటమి ప్రభుత్వం సాధించిన విజయంగా పేర్కొన్నారు. గత 5 ఏళ్ళలో జగన్ తన సొంత కేసుల కోసం రాష్ట్ర ప్రయోజనాలను తాకట్టు పెట్టారని విమర్శించారు. రాష్ట్ర తెలుగుయువత ఉపాధ్యక్షులు షేక్ ఫిరోజ్, షేక్ నాగుల్ మీరా (బాబు), గుత్తికొండ కిరణ్ యాదవ్, షేక్ షుకూర్, మన్నెం శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## 'తల్లికి వందనం' అభినందనీయం : అప్సా

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రైవేటు పాఠశాలలకు తల్లికి వందనం పథకాన్ని వర్తింప చేసే అంశంలో రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ సానుకూలత వ్యక్తం చేయటం అభినందనీయమని ఏపీ ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ (అప్సా) రాష్ట్ర కో చైర్మన్ మేకల రవీంద్రబాబు, రాష్ట్ర కోశాధికారి చెరుకూరి శ్రీహరి, రాష్ట్ర ఉపాధ్యక్షులు వంగా శ్రీనివాసరావు, గుంటూరు జిల్లా అధ్యక్షులు సాధినేని మురళి అన్నారు. స్థానిక విజేత హైస్కూల్లో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అసోసియేషన్ నాయకులు మాట్లాడుతూ బడ్జెట్ స్కూల్స్‌లో 95 శాతం మంది విద్యార్థులు బీపీఎల్ కుటుంబాలకు చెందినవారని అటువంటి విద్యార్థులకు తల్లికి వందనం పథకం శ్రీరామరక్ష అని పేర్కొన్నారు. విద్యార్థులకు క్వాలిటీ ఎడ్యుకేషన్ అందించేందుకు పూర్తి స్థాయిలో అధ్య యనం చేసిన తర్వాత అన్ని సంఘాల నాయకులతో చర్చలు జరిపి తల్లికి వందనం పథకాన్ని ఇంప్లిమెంట్ చేసేందుకు చర్యలు తీసుకుంటానని మంత్రి లోకేష్ చెప్పటాన్ని స్వాగతిస్తున్నామని అన్నారు. ఈ పథకానికి సంబంధించిన విధి విధానాలను రూపొందించినట్లయితే ఎన్రోల్మెంట్ తో పాటు విద్యార్థుల హాజరు కూడా పెరిగే అవకాశం ఉంటుందన్నారు. అనంతరం ఎమ్మెల్యే, మాజీ మంత్రి కన్నా లక్ష్మీనారాయణను ఆయన నివాసంలో కలిసి శాలువతో సత్కరించి పుష్ప గుచ్ఛాన్ని అందించి అభినందనలు తెలుపుతూ బడ్జెట్ పాఠశాలల సమస్యలను వివరించారు. సమావేశంలో అసోసియేషన్ నాయకులు, వివిధ పాఠశాలల డైరెక్టర్లు పాల్గొన్నారు.

## విజ్ఞాన్స్ లైబ్రేరియన్‌కు అయ్యంకి వెలగా పురస్కారం

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : విజ్ఞాన్స్ యూనివర్సిటీ ప్రధాన గ్రంథాలయ అధికారిణి ఆచంట రజనీకుమారి గ్రంథాలయ పితామహుడు, పద్మశ్రీ అయ్యంకి వెంకటరమణయ్య, గ్రంథాలయ గాంధీ డాక్టర్ వెలగా వెంకటప్పయ్యల పేర్లతో ప్రతిష్టాత్మకంగా ఇచ్చే గ్రంథాలయ పురస్కారం అందుకున్నారని వర్సిటీ వైస్ చాన్స్‌లర్ ప్రొఫెసర్ పి.నాగభూషణం గురువారం తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమంలో వీసీ మాట్లాడుతూ అన్నమయ్య సేవా సమితి ఆధ్వర్యంలో గుంటూరులోని బృందావన్ గార్డెన్స్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి డాక్టర్ జస్టిస్ కేజీ శంకర్, డాక్టర్ ఆరేటి కృష్ణకుమారీలు చేతుల మీదుగా గ్రంథాలయ పురస్కారంతో పాటు రూ.10 వేల నగదు బహుమతిని అందుకున్నారని వెల్లడించారు. ఆచంట రజనీకుమారి గడిచిన 28 సంవత్సరా లుగా లైబ్రేరియన్‌గా ఎంతో విలువైన సేవలు అందించారని, వర్సిటీలో డిజిటల్ లైబ్రరీను ఏర్పాటు చేయడంతో పాటు ఎప్పటికప్పుడు విద్యార్థులు, రీసెర్చ్ స్కాలర్స్, అధ్యాపకులకు అవసరమైన పుస్తకాలను, పరిశోధన పత్రాలను అందజేయడంలో చేసిన కృషికి గాను ఈ పురస్కారం లభించిందన్నారు. పురస్కారంను అందుకున్న ఆచంట రజనీకుమారిను విజ్ఞాన్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య, వర్సిటీ వైస్ చాన్స్‌లర్ ప్రొఫెసర్ పి.నాగభూషణ్, రిజిస్ట్రార్ డాక్టర్ ఎంఎస్ రఘునాథన్ తదితరులు అభినందించారు.

## యువకుడి ఆత్మహత్య

విశాలాంధ్ర-మంగళగిరి : మంగళగిరి మండలం, కాజా గ్రామ శివారు పొలాల్లో గల లహరి వెంచర్‌లో ఒక యువకుడు చెట్టుకు ఉరివేసుకొని చనిపోవడం జరిగింది. గ్రామస్తులు, రైతులు తెలిపిన వివరాలు ప్రకా రం మంగళగిరి మండలం కాజా గ్రామ శివారులో గల పొలాలలో ఉన్న లహరి వెంచర్ కాళీ స్థలాల్లో ఉన్న చెట్టుకు మృతుడైన పడమట శ్రీనివాస రావు(36) యువకుడు గురువారం సుమారు 7:30 గంటల నుంచి 11 వరకు పొలాలలోని రోడ్లలో స్కూటీపై తిరిగినట్లు తెలిపారు. గ్రామస్తులు సదరు ఖాళీ ప్రదేశంలోనికి వెళ్ళగా చెట్టుకు ఉరేసుకొని చనిపోయి వేలాడుతూ ఉండటం గమనించి పోలీసులకు సమాచారం అందించగా సంఘటనా స్థలానికి మంగళగిరి రూరల్ ఎస్సై చిరుమామిళ్ల వెంకటేశ్వర్లు ప్రొబేష నరీ డీఎస్పీ భార్గవి, సిబ్బంది వెళ్లి సంఘటనా స్థలాన్ని పరిశీలించి అక్కడ గల స్కూటీని బట్టలు గల బ్యాగును పురుగుల మందు కొంత తాగి ఉన్న డబ్బాను గుర్తించారు. దీనిపై వారి బంధు వులకు సమాచారం అందించి మృతదేహాన్ని హాస్పటల్‌కు తరలించారు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు రూరల్ ఎస్సై సిహెచ్ వెంకట్ తెలిపారు.

## పరిశుభ్రతే అతిసారం నుండి రక్షిస్తుంది

విశాలాంధ్ర - తెనాలి : పరిశుభ్రతే మనల్ని అతిసారం నుండి రక్షిస్తుందని పురపాలక సంఘ కమిషనర్ బి. శేషన్న అన్నారు. స్థానిక బోస్‌రోడ్డులోని నెహ్రూని కేతన్ పాఠశాలలో పురపాలక సంఘం ఆధ్వర్యంలో గురువారం సాయంత్రం అతిసారంపై జరిగిన అవగాహన సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. సభకు నెహ్రూ నికేతన్ మేనేజింగ్ డైరెక్టర్ మురళీకాంత్ వి దాసరి అధ్యక్షత వహించారు. శేషన్న తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ శుభ్రత అనేది మన ఇంటి నుండే ప్రారంభం కావాలని ప్రతి ఒక్కరూ భావించాలని అన్నారు. ప్రతి పాఠశాలలో మరుగు దొడ్లను పరిశుభ్రంగా ఉంచాలి. చెత్తను ఎక్కడ పడితే అక్కడ పడవేయకుండా పురపాలక సంఘం వారి చెత్తసేకరణ వాహనం వారికి అందించాలని కమిషనర్ శేషన్న కోరారు. ఒకరోజులో మూడు సార్లు నీళ్ళ విరేచనాలైతే కాచి చల్లార్చిన లేదా మినరల్ వాటర్ ఒక బాటిల్ తీసుకుని దానిలో ఒక ప్యాకెట్ ఓఆర్ఎస్ పొడిని కలుపుకుని నాలుగు గంటలలోపే తాగాలన్నారు. అలా చేసినా విరేచ నాలు తగ్గని ఎడల వైద్యుని సంప్రదించాలని డాక్టర్ నిర్మల సూచించారు. సభానంతరం కమిషనర్ శేషన్న, డాక్టర్ నిర్మలను నెహ్రూనికేతన్ యాజమాన్యం దుశ్శాలువ, జ్ఞాపికతో ఘనంగా సత్కరించారు. పురపాలక సంఘ సిబ్బంది, నెహ్రూనికేతన్ బాలబాలికలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## దోమల నిర్మూలనకు ప్రత్యేక చర్యలు

విశాలాంధ్ర-పొన్నూరు : అకాల వర్షాలకు పొన్నూరు పట్టణంలో దోమలు ఉధృతమైన దృష్ట్యా మున్సిపల్ కమిషనర్ నయీం అహ్మద్ నేతృత్వంలో నిడుబ్రోలు ప్రాంతంలో మురుగు కాల్వల్లో మడ్డి ఆయిల్ బాల్స్ వేశారు. మడ్డి ఆయిల్ బాల్స్ వలన దోమల లార్వా చనిపోతుందని కమిషనర్ తెలిపారు. పట్టణ ప్రజలు మున్సిపల్ సిబ్బందికి సహకరించాలని ఆయన కోరారు. శానిటరీ ఇన్‌స్పెక్టర్ ప్రసాదు, సిబ్బంది పాల్గొన్నారు.

## జేసీని కలసిన జాస్తి వీరాంజనేయులు

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : గుంటూరు జిల్లా సంయుక్త కలెక్టర్‌గా పదవీ బాధ్యతలు చేపట్టిన ఎ. భార్గవ్ తేజను అఖిల భారత పంచాయతీ పరిషత్ (న్యూఢిల్లీ) జాతీయ ఉపాధ్యక్షులు, అమరావతి అభివృద్ధి కమిటీ చైర్మన్ డాక్టర్ జాస్తి వీరాంజనేయులు, కాట్రపాడు సర్పంచ్ మేదరమెట్ల శివ శంకర్ ఆయన ఛాంబర్‌లో గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శ్రీవారి శేష వస్త్రంతో ఆయనను ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం డాక్టర్ జాస్తి వీరాంజనేయులు మాట్లా డుతూ భార్గవ్ తేజ గతంలో కర్నూలు మున్సిపల్ కార్పొరేషన్‌లో తూర్పు గోదావరి జిల్లా సంయుక్త కలెక్టర్‌గా పని చేసి ఎంతో పేరు ప్రఖ్యాతలు సంపాదిం చారని కొనియాడారు. ఒక నిజాయితీ గల అధికారిని గుంటూరు జిల్లాకు సంయుక్త కలెక్టర్‌గా నియమించడం పట్ల ఆనందం వ్యక్తంచేశారు.

## ర్యాగింగ్‌కు పాల్పడిన వారిపై చర్యలు

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : ఎన్‌సీసీ చాలా క్రమ శిక్షణ కలిగిన సంస్థ అని, ఎలాంటి క్రమశిక్షణా రాహిత్యా నికి ఆస్కారం ఉండదని, అయినప్పటికీ ర్యాగింగ్‌కు పాల్పడిన వారిపై క్రమ శిక్షణా చర్యలు తప్పవని ఎన్‌సీసీ గ్రూప్ కమాండర్ కల్నల్ ఎస్ఎం చంద్రశేఖర్ తెలిపారు. సంస్థాగత నైతికత, శిక్షణా నిర్మాణం బృంద స్ఫూర్తిని, పరస్పర మద్దతును, బలహీనులు, అణగారిన వర్గాల అభ్యున్నతిని పెంపొందిస్తుందన్నారు. ఈ మేరకు గురు వారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ర్యాగింగ్‌కు సంబంధించిన వైరల్ వీడియోను పల్నాడు జిల్లాలో పోలీసులు సుమోటోగా పరిశీ లిస్తున్నారని, నేషనల్ క్యాడెట్ కార్ప్స్ వ్యవస్థకు వ్యతిరేకంగా ఏదైనా విచలనం డిఫాల్టర్లు, అటువంటి తప్పు పద్ధతులను కలిగి ఉన్న సంస్థపై కఠినమైన క్రమ శిక్షణా చర్యలకు దారితీస్తుందని, పల్నాడులో జరిగిన ర్యాగింగ్ ఘటనలో ఎన్‌సీసీ క్యాడెట్ల ప్రమేయం ఉన్నట్లు మీడియాలో వార్తలు వస్తున్నట్లు చెప్పారు. కేసు పోలీసుల విచారణలో ఉందని, యూనిఫాం సంస్థగా ఎన్‌సీసీ యువతలో ఐక్యత, క్రమశిక్షణ, దేశ నిర్మాణం కోసం నిలుస్తుందన్నారు.

## దోమల పెరుగుదలను గణనీయంగా తగ్గించవచ్చు

- రాష్ట్ర ఎడిషనల్ డైరెక్టర్ డాక్టర్ సుబ్రహ్మణ్యేశ్వరి

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : దోమలను పిల్ల దశలోనే చంపి వేయటం వలన దోమల పెరుగుదల గణనీయంగా తగ్గించవచ్చని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎడిషనల్ డైరెక్టర్ డాక్టర్ సుబ్రహ్మణ్యేశ్వరి పేర్కొ న్నారు. దోమల ద్వారా వ్యాపించే మలేరియా, డెంగీ, మెదడువాపు, బోదకాలు, చికెన్ గునియా తదితర వ్యాధులు సంక్రమిస్తాయని తెలిపారు. దోమలను నిర్మూలించడంలో భాగంగా బయోలాజికల్ కంట్రోల్ క్రింద, గంబుషియా అనే చేపలను నీటిలో వదిలిపెడతారని, ఈ చేపలలో సంతానోత్పత్తి రేటు చాలా ఎక్కువగా ఉండటం వలన అవి దోమల లార్వాలను తినేసి దోమలు పెరగకుండా చేస్తాయని వెల్లడించారు. మంగళగిరి సబ్ యూనిట్ పరిధిలోని నీటి నిలువలలో, కోనేరులో ఈ చేప పిల్లలను గురువారం వదిలారు. అనంతరం డిఎంహెచ్ఓ డాక్టర్ విజయలక్ష్మీ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం జూన్ మాసం మలేరియా నివారణ మాసోత్స వాన్ని జూలై మాసం డెంగ్యూ నివారణ మాసోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో మలేరియా అధికారి సుబ్బారాయణం, జోనల్ మలేరియా అధికారి డాక్టర్ వినోద్ కుమార్, అడిషనల్ డైరెక్టర్ వీర్రాజు, అసిస్టెంట్ కమిషనర్ శ్రీ లక్ష్మీపతి, సహాయ మలేరి యా అధికారి రాజునాయక్, స్టేట్ నుండి సహాయ మలేరియా అధికారి శ్రీ పార్వతీశం, మంగళగిరి మలేరియా సబ్ యూనిట్ అధికారి శ్రీమన్నారాయణ, సూపర్వైజర్లు సాగర్, సైదులు, హెల్త్ అసిస్టెంట్లు నరసింహారావు, శ్రీనివాసరావు, నరసింహమూర్తి, మంగళగిరి పట్టణంలోని, ఏఎన్ఎంలు ఆశాలు, పాల్గొన్నారు.

## జిల్లాలో లక్ష క్రియాశీలక సభ్యత్వాలు లక్ష్యం

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: గుంటూరు జిల్లాలో జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వాలు లక్షకు పైగా నమోదు కావాలని ఉమ్మడి గుంటూరు జిల్లా జనసేన అధ్యక్షుడు గాదె వెంకటేశ్వరరావు పార్టీ శ్రేణు లకు పిలుపునిచ్చారు. జనసేన జిల్లా లీగల్ సెల్ ఉపాధ్యక్షుడు వెలిదండి కోటేశ్వరరావు ఆధ్వర్యంలో గురువారం జిల్లా కోర్టు ఆవరణలో సభ్యత్వ నమోదు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భ ంగా గాదె వెంకటేశ్వరరావు మాట్లాడుతూ జనసేన క్రియాశీలక సభ్యత్వ నమోదుకు అన్ని వర్గాల ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తుందని హర్షం వ్యక్తం చేశారు. క్రియాశీలక సభ్యత్వం తీసుకున్న న్యాయ వాదులు మాట్లాడుతూ పవన్ కల్యాణ్ లాంటి మహోన్నతమైన వ్యక్తితో కలిసి నడవటం తమకు ఎంతో గర్వ కారణంగా ఉందన్నారు. కార్యక్రమంలో జనసేన నేతలు కొర్రపాటి నాగేశ్వరరావు, మాణిక్యాలరావు, ఆళ్ళ హరి, నారదాసు ప్రసాద్, శిఖ బాలు, మధులాల్ న్యాయ వాదులు సతీష్, చెన్నారావు, సాయి చందు, సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

## రేపు పొన్నూరు లుంబినివనంలో 'బహిరంగ సభ'

- హాజరుకానున్న కవులు, రచయితలు, సామాజిక విశ్లేషకులు

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : దళిత బహుజన ఉద్యమ నేత, మహాకవి డాక్టర్ కత్తి పద్మారావు 71వ జన్మదినాన్ని కుల నిర్మూలన దినంగా పాటిస్తూ ఈ నెల 27, శనివారం ఉదయం 10 గంటలకు గుంటూరు జిల్లా పొన్నూరు లుంబిని వనంలో గొప్ప బహిరంగ సభ జరుగునని భీమ్ భారత్ రాష్ట్రఅధ్యక్షులు పాగళ్ళ ప్రకాష్ తెలిపారు. దళిత బహుజన మేధావులు, కవులు, రచయితలు, సాహిత్య, సామాజిక విశ్లేషణలో సమకాలిన సమాజానికి మార్గదర్శి. శార్వాక. బౌద్ధ. మహాత్మ పూలే పెరియార్ రామస్వామి నాయకర్, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆలోచనలను ముందుకు నడిపే మార్గదర్శకులు పాల్గొంటారన్నారు. ఈ సభలో డాక్టర్ కత్తి పద్మారావు రచించిన గ్రంథాలను ఆవిష్కరించేందుకు రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలు తరలివచ్చి కుల నిర్మూలన సభ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. గురువారం స్థానిక భీమ్ భారత్ రాష్ట్ర కార్యాలయంలో బహిరంగ సభకు సంబందించిన కరపత్రాలు ఆవిష్కరించారు. కరపత్ర ఆవిష్కరణలో తాటికొండ నరసింహారావు, సాదు మాల్యాద్రి, డెన్నిస్ రాయ్, శిఖా సురేష్, వేల్పుల నరసింహారావు, చారువాక, చిన్నం డేవిడ్, ఆర్. సమత తదితరులు ఉన్నారు.

## ఏఎన్‌యూ డిగ్రీ రెండవ సెమిస్టర్ ఫలితాలు విడుదల

విశాలాంధ్ర-మంగళగిరి : ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం ఏప్రిల్‌లో నిర్వహించిన డిగ్రీ కోర్సుల 2వ సెమిస్టర్ పరీక్ష ఫలితాలను గురువారం ఇన్‌చార్జ్ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కె.గంగాధరరావు విడుదల చేశారు. ఈ పరీక్షలకు 9792 మంది హాజరు కాగా వారిలో 5670 మంది ఉత్తీర్ణత సాధించి నట్లు పేర్కొ న్నారు. అదనపు పరీక్షలు నియంత్రణ అధికారి రెడ్డి ప్రకాష్‌రావు మాట్లాడుతూ డిగ్రీ పరీక్షల ఫలితాలను యూనివర్సిటీ వెబ్‌సైట్ www.anu.ac.inలో పొందుపరిచి నట్లు పేర్కొ న్నారు. ఫలితాలకు సంబంధించి రీవాల్యుయేషన్‌కు దరఖాస్తు చేసుకునేవారు ఆగస్టు 8వ తేదీలోగా ఒక్కో పేపర్‌కు రూ.1240 చెల్లించి దరఖాస్తు చేసుకోవచ్చని చెప్పారు. అలాగే పర్సనల్ వెరిఫికేషన్‌కు ఒక్కో పేపర్‌కు రూ.12 60 చెల్లించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. దరఖాస్తులు చేసు కున్న వారు ఆయా కళాశాల ప్రిన్సిపాల్ ద్వారా వర్సిటీ డిగ్రీ పరీక్షల కోఆర్డినేటర్ కార్యాలయానికి పంపాలని సూచించారు. ఫలితాల విడుదల కార్యక్రమంలో ఇన్‌చార్జ్ రెక్టార్ ప్రొఫెసర్ కె.రత్నషీలామణి, ఇన్‌చార్జ్ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ జి.సింహాచలం, డిగ్రీ పరీక్షల కోఆర్డినేటర్ ఆచార్య సంధ్య కోలే, సీటీఏ ప్రొఫెసర్ సత్యనారాయణ, డాక్టర్ భవిత, డాక్టర్ మాధవి పాల్గొన్నారు.

# విశాలాంధ్ర గుంటూరు జిల్లా

## నూతన మోటారు వాహన చట్టం అమలు చేయాలి

- సీసీఐ జాతీయ ఉపాధ్యక్షులు డాక్టర్ చదలవాడ హరిబాబు

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : మోటారు వాహన చట్టములోని సెక్షన్ 200ను కేంద్ర ప్రభుత్వం సవరిస్తూ ఉత్తర్వులు జారీ చేసిందని, నిబంధనలు ఉల్లంఘించి వాహనం నడిపితే జరిమానతో పాటు, జైలు శిక్ష కూడా విధిస్తారని జిల్లా విజిలెన్స్ కమిటీ సభ్యులు, జాతీయ వినియోగదారుల సమన్వయ సమితి (సీసీఐ)ఉపాధ్యక్షులు డాక్టర్ చదలవాడ హరిబాబు కలెక్టర్ నాగలక్ష్మిని కోరారు. అదేవిధంగా జిల్లాలో ఈ చట్టం అమలయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ మేరకు గురువారం గుంటూరు జిల్లా కలెక్టర్ వారి కార్యాలయంలో గర్థపురి కన్స్యూమర్స్ కౌన్సిల్, జిల్లా విని యోగదారుల సమాచార కేంద్రం సంయుక్తంగా జిల్లా కలెక్టర్ నాగలక్ష్మిని జిల్లా విజిలెన్స్ కమిటీ సభ్యులు కలిసి 'గీత దాటితే శిక్షలే' గోడప్రతిను ఆవిష్కరింప జేశారు. కలెక్టర్ నాగలక్ష్మి సానుకూలంగా స్పందించారు. గుంటూరు జిల్లా రహదారి భద్రత కమిటీలో ఎన్‌జీఓగా మీ గర్థపురి కన్స్యూమర్స్ కౌన్సిల్ వారిని మెంబరుగా నియమిస్తామని కలెక్టర్ నాగలక్ష్మి పేర్కొన్నారు. కలెక్టర్ నాగలక్ష్మిను కలిసిన వారిలో నాగమణి, మల్లికార్జునరావు, విజిలెన్స్ కమిటీ సభ్యులు బీరాల నాగేశ్వరరావు, మునిపల్లె కవిత, బేబీ సరోజిని పాల్గొన్నారు.

## వాహనదారులు నిబంధనలు పాటించాలి

- గుంటూరు ఉప రవాణా కమిషనర్ షేక్.కరీం

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : గుంటూరు నగరంలో నీళ్ల సరఫరా చేసే వాటర్ ట్యాంకర్ వాహనాలు పర్మిట్లు, లైసెన్సులు, ఇన్స్యూరెన్స్‌లు లేకుండా ఇష్టారాజ్యంగా తిరుగుతున్నాయి. గురువారం గుంటూరు ఎంవీఐలు ప్రత్యేక తనిఖీలు చేపట్టారు. అనంతరం గుంటూరు ఉప రవాణా కమిషనర్ షేక్.కరీం మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా నీళ్ల సరఫరా చేసే ట్యాంకర్ల యజమానులు తమ వాహనాలకు సంబంధించి అన్ని రోడ్లు పన్నులు, పర్మిట్లు, ఇన్స్యూరెన్సులు, డ్రైవింగ్ లైసెన్సు లు తప్పక కలిగి ఉండాలని, లేని పక్షంలో కేసులు నమోదు చేసి వాహ నాలు తిరగకుండా చర్యలు చేపట్టాల్సి ఉంటుందన్నారు. పర్మిట్లు, పన్నులు, డ్రైవింగ్ లైసెన్సులు లేని మూడు లారీ నీళ్ల ట్యాంకర్లు, రెండు ట్రాక్టర్లపై కేసులు నమోదు చేశారు.

## ఖాళీ స్థలాల్లో పిచ్చి మొక్కలు

- వాట్సాప్ ద్వారా మంత్రి లోకేష్‌కు మెసేజ్
- 2 గంటల్లో సమస్య పరిష్కారం

విశాలాంధ్ర-మంగళగిరి : మంగళగిరి తాడేపల్లి కార్పొరేషన్ పరిధి భాపనయ్య నగర్ 17వ సచివాలయ పరిధిలో ఖాళీ స్థలాల్లో పిచ్చి మొక్కలు విపరీతంగా పెరిగిపోయాయి. దీనివలన దోమలు విజృంభిస్తున్నాయి. మురుగునీరు నిల్వఉండటంతో దుర్వా సన వస్తుందని, అంటురోగాలు ప్రబలుతున్నాయని స్థానికులు ఐటీ, విద్యా శాఖల మంత్రి, మంగళగిరి ఎమ్మెల్యే నారా లోకేష్, మంగళగిరి మున్సిపల్ కమిషనర్‌లకు వాట్సాప్ ద్వారా సందేశం పంపారు. స్పందించిన ఆయన సమస్యను పరిష్కరించాలని అధికారులకు సూచించారు. కేవలం రెండు గంటల్లోనే మున్సిపల్ సిబ్బంది ఆ ప్రాంతానికి చేరుకొని ఖాళీ స్థలాల్లో పిచ్చి మొక్కలను క్రేన్ సాయంతో తొలగించారని స్థానికులు తెలిపారు. ఈ మేరకు హర్షం వ్యక్తం చేసిన వారు నారా లోకేష్‌కు, అధికారులకు ధన్యవాదాలు తెలిపారు.

## ప్రతి ఇంటికి తాగునీరు అందించడమే ప్రభుత్వ లక్ష్యం

విశాలాంధ్ర-ప్రత్తిపాడు : ప్రత్తిపాడు మండలం పాత మల్లాయపాలెం పంచాయతీలో 'హర్ ఘర్ జల్ అండ్ ఓడీఎఫ్ ప్లస్' అంశాలపై ప్రత్యేక గ్రామ సభ నిర్వహించారు. ఈ గ్రామ సభకు పంచాయతీ ఉప సర్పంచ్ అధ్యక్షతన ఏర్పాటు చేశారు. హర్ ఘర్ జల్ కార్యక్రమానికి సంబంధించి గ్రామంలో ప్రతి ఇంటికి కుళాయి కనెక్షన్ అందించి తద్వారా ఆ కుటుంబానికి సురక్షితమైన తాగునీరు అందించి, ఆ నీటికి ఎప్పటికప్పుడు పరీక్షలు నిర్వహించి స్వచ్ఛమైన నీటిని గ్రామంలోని అన్ని కుటుంబాలకు అందిచడమే హర్ ఘర్ జల్ కార్యక్రమ ముఖ్య ఉద్దేశమని ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ వినీల్ కుమార్ వివరించారు. ఓడీఎఫ్ ప్లస్ కార్యక్రమంకు సంబంధించి గ్రామంలోని ప్రతి ఒక్క కుటుంబం మరుగు దొడ్డి నిర్మించుకొని, దాన్ని ప్రతి నిత్యం వినియోగంలోకి తీసుకువచ్చేలా చూడడమే ఓడీఎఫ్ ప్లస్ ముఖ్య ఉద్దేశమన్నారు. ప్రత్యేక గ్రామ సభకు ఇన్‌చార్జ్ ఈఓ(పీఆర్అండ్ఆర్‌డీ) షేక్ ఖాజా, స్వచ్ఛ భారత్ మండల రిసోర్స్ కో ఆర్డినేటర్ డి.శ్రీనివాసరావు, పంచాయతీ కార్యదర్శి పీవీ నాగి రెడ్డి తదితరులు హాజరయ్యారు.

## వరి రైతులు అధికారుల సూచనలు పాటించాలి

విశాలాంధ్ర-పొన్నూరు : పొన్నూరు మండలం మునిపల్లె, నండూరు గ్రామాలలో జిల్లా డయాగ్నస్టిక్ టీమ్ వరి పొలాలను సందర్శించారు. బీసీఎల్ ఏడీఏ ఐ.సునీత వరి పైరు 25 రోజుల నుంచి 30 రోజులు సమయంలో సూడోమోనాస్ ఫ్లోరిసెన్స్ అనే జీవ శిలీంద్ర నాశినిని ఒకసారి పిచికారి చేసినట్లయితే అన్ని రకాల తెగుళ్ల నుంచి పైరుని కాపాడుతుందని రైతులకు అవగాహన కల్పించారు. రైతులు యాజమాన్య పద్ధతులు పాటించాలని డాట్ సెంటర్ లాం ఫారం కోఆర్డినేటర్ డాక్టర్ ఎం.నగేష్ అన్నారు.

## దోమల లార్వాలే గంబూషియా చేప ఆహారం

విశాలాంధ్ర-తెనాలి : తెనాలి, చినరావూరు సత్యనారాయణ పార్కులో గాంబుషియా చేపలను మున్సిపల్ కమిషనర్ బి.శేషన్న, చైర్‌పర్సన్ తాడిబోయిన రాధిక గాంబుషియా చేపలను పార్కులోని చెరువులో వదిలారు. తెనాలి మలేరియా విభాగము, మున్సిపల్ విభాగాల సంయుక్త ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం గురువారం జరిగింది. కమిషనర్ బి.శేషన్న మాట్లాడుతూ దోమల అభివృద్ధి నివారించు టకు ఈ చేపలు బాగా ఉపకరిస్తాయన్నారు. మున్సిపల్ వైస్ ఛైర్మన్ మాలేపాటి హరిప్రసాద్, అత్తోట నాగమణి, ఎంహెచ్ఓ కారుమూరు హెలెన్ నిర్మల, ఉద్యానవన శాఖాధికారి శేషుబాబు, షేక్ నవీద్, షేక్ రషీద్‌లు పాల్గొన్నారు.


**CHANGE OF NAME**

I, **KANUNGA NIKEETA PRATHEEK** (Old Name), W/o. **KANUNGA PRATHEEK**, Resident of Door No.5-84-1, Pandaripuram 2nd Lane, Guntur - 522006, Guntur District, Andhra Pradesh. I have changed my name as **KANUNGA NIKEETA** (New Name) W/o. **KANUNGA PRATHEEK**. Hereafter my name is known as **KANUNGA NIKEETA** (New Name) W/o. **KANUNGA PRATHEEK**.



ఎస్.ఆర్.ఐ అకాడమి ఆఫ్ సైన్సెస్, చినకాకాని,
మంగళగిరి రోడ్, గుంటూరు జిల్లా - 522 503, ఆం.ప్ర.
918645-230101, 230102 | www.nias.ac.in
ఎస్.ఆర్.ఐ అకాడమి ఆఫ్ సైన్సెస్

**గమనిక : మెడికల్ రికార్డ్స్ తొలగించబడుచున్నవి!**

ఎస్.ఆర్.ఐ జనరల్ & సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, చినకాకాని వారు 2014 నుండి 2015 సంవత్సరములకు మధ్యగల "మెడికల్ రికార్డ్స్" తొలగించాలని నిర్ణయించడమైనది. ఈ విషయానికి సంబంధించి మరింత సమాచారం కొరకు 05 ఆగష్టు 2024లోగా ఈ క్రింది నెంబర్లను సంప్రదించగలరని మనవి.

డా.జి.శ్రీనివాస రావు
మెడికల్ సూపరింటెండెంట్

PH : 08645-236177, 96 76 75 0276

# విశాలాంధ్ర
## పల్నాడు జిల్లా

### సీజనల్ వ్యాధులపై ముందస్తు చర్యలు : కలెక్టర్

విశాలాంధ్ర-శావల్యాపురం: సీజనల్ వ్యాధులు గ్రామాల నందు వ్యాపించ కుండా ముందుస్తుగానే పారిశుద్ధ్యం పనులు చేపట్టాలని జిల్లా కలెక్టరు పి.అరుణ్ బాబు సంబందిత అధికారులను ఆదేశించారు. మండలంలోని ప్రాథ మిక ఆరోగ్య కేంద్రం, తహశీల్దార్, మండల పరిషత్ కార్యాలయా లను పల్నాడు జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు గురువారం అకస్మికంగా సందర్శించారు. ముందుగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి అక్కడ అందిస్తున్న వైద్య సేవలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఫార్మసి, ల్యాబ్, రిజిస్టర్ లను పరిశీలించి ఎప్పటికప్పుడు రిజిస్టర్లను పూర్తి చేయాలన్నారు. వైద్య సేవలు పొందుతున్న పలువురు పేషంట్లను పరామర్శించి వారికి అందిస్తున్న వైద్య సేవల గురించి తెలుసుకున్నారు. ల్యాబ్ నందు రూ. లక్షలు విలువ చేసే పరీక్ష యంత్ర పరికరాలు ఉన్నప్పటికి ఫ్రీజ్ లేకపోవడం వలన నిరూపయోగంగా మారాయని కలెక్టరు దృష్టికి తీసుకుని వెళ్లగా వీలైనంత త్వరగా ఫ్రిజ్ సమకూరే విధంగా చర్యలు చేపట్టాలని వైద్యాధికారికి సూచించారు. అనంతరం మండల పరిషత్, మండల రెవెన్యూ కార్యాలయానికి పరిశీలించి అక్కడ అందిస్తున్న సేవల వివరాలను అడిగి తెలుసుకుని సిబ్బందికి తగు సూచనలు చేశారు. మండల ప్రజలు అందించిన అర్జీలను పరిశీలించి వెంటనే పరిష్కరించాలని సంబంధించిథ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో సరోజిని, ఇన్‌ఛార్జీ జిల్లా వైద్యాధికారిణి పద్మావతి, ఎంపిడివో కవిత, డిప్యూటీ తహశీల్దార్ నాగరాజు, డాక్టర్ రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

### మంచినీటి చెరువులోకి గంబూషియా చేపలు

విశాలాంధ్ర-గురజాల: పల్నాడు జిల్లా మలేరియా అధికారి కె రవి రత్నాకర్ ఆదేశానుసారం గురజాల పట్టణంలోని తాగునీటి బావులు, మంచినీటి చెరువులో గురువారం గంబుషియా చేపలను వదిలినట్లు గురజాల మున్సిపల్ కమిషనర్ ఏయం శ్రీనివాసరావు తెలిపారు. గురజాలలోని పలనాటి నాగమ్మ మంచినీటి చెరువులో గంభూషియా చేపలు వదలడం వలన మంచినీటి చెరువులో బావుల్లో ఉన్నటువంటి దోమ లార్వాలను తినేస్తాయి అని అధికా రులు తెలిపారు. ప్రజలందరూ దోమతెరలను వాడవలెను అని, వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత ఎంతో ముఖ్యమని మలేరియా సబ్ యూనిట్ ఆరోగ్య పర్యవేక్షకులు అంకమ్మరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఏ. మోహన్ శ్రీనివాసరావు, ఏఈ షేక్ మొహమ్మద్ ఖాసిం, జూనియర్ అసిస్టెంట్ భీమారాజు, ఫిట్టర్ జక్క శ్రీనివాసరావు, అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ల్యాబ్ టెక్నీషియన్ షేక్ అనీఫ్ పాల్గొన్నారు.

### ఆధార్ స్పెషల్ డ్రైవ్‌ను సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర-నూజెండ్ల : మండలంలోని రవ్వారం సచివాలయ పరిధిలో గురువారం ఆధార్ స్పెషల్ డ్రైవ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని డీఎల్డీవో వెంకట రెడ్డి, ఎంపీడీవో టి.వీరభద్రాచారి పరిశీలించారు. డీఎల్డీఓ వెంకటరెడ్డి మాటా డుతూ ఈ స్పెషల్ డ్రైవ్ కార్యక్రమంలో ఆధార్ సవరణలు, అడ్రస్ మార్పు, అక్షర దోషాలు సవరణ, బయోమెట్రిక్, అప్‌డేట్ వంటి సేవలను నిర్వహిస్తు న్నట్లు తెలిపారు. ఈ అవకాశాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

### ప్రభుత్వ పాఠశాలల్లోనే మెరుగైన విద్య

విశాలాంధ్ర-శావల్యాపురం: ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన వసతులతో కూడిన నాణ్యమైన విద్య అందిస్తున్నామని డిఈఓ అన్నారు. మండలంలోని స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాలను డిఈఓ మేడా వెంకటేశ్వర్లు గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యా శిక్షా సప్తాహ కార్యక్రమంలో బాగంగా జరుగుతున్న కార్యక్రమాలను పరిశీలించారు. పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీ లించి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించి, వెనుక బడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఈకార్యక్రమంలో ఎంఈఓ మద్దికుంట సాంబశివరావు, ఇన్‌చార్జి హెచ్ఎం శ్రీనివాసరాజు, సినియర్ అంగ్ల ఉపాధ్యాయులు బివి నాగేశ్వరరావు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

### బదిలీపై వెళ్తున్న తహశీల్దార్‌కు సన్మానం

విశాలాంధ్ర-దుర్గి: ఎన్నికల విధులు ముగించుకొని ప్రభుత్వ ఆదేశాల మేరకు బదిలీ పై వెళ్తున్న దుర్గి మండల తహశీల్దార్ జి.రజని కుమారిని డిప్యూటీ తహశీల్దార్ ఫణీంద్ర కుమార్, విఆర్వోలు, ఆఫీస్ సిబ్బంది, విఆర్ఏలు, సర్వే అసిస్టెంట్లు గురువారం ఘనంగా సన్మానించారు. ఈ సంద ర్భంగా ఆమెకు పూలబొక్కెలు అందించి, శాలువాలతో సన్మానించి సారె (చీర ) బహూకరించారు. అనంతరం డీప్యూటీ తహశీల్దార్ ఫణీంద్ర కుమార్ మాట్లాడుతూ ఎన్నికల సమయంలో తహశీల్దార్‌గా విధులు నిర్వహించి అందరూ మన్ననలు పొందారని, ఆమె సేవలు మరువలేమని అన్నారు. ఈకార్యక్రమంలో సర్వేయర్ రఘుపతి, నిర్మల, రత్న కుమార్, జీరయ్య, అనిల్, విఆర్వోలు, విఆర్ఏలు, సర్వే అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

# 4, 5 తేదీల్లో సీపీఐ జిల్లా సమావేశాలు

– సీపీఐ పల్నాడు జిల్లా కార్యదర్శి మారుతీ వర ప్రసాద్

విశాలాంధ్ర-నరసరావుపేట: భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ పల్నాడు జిల్లా కార్యవర్గ సమావేశం, జిల్లా జనరల్ బాడీ సమావేశాలు ఆగస్టు 4, 5 తేదీలలో పల్నాడు జిల్లా నరసరావుపేట పట్టణంలోని సీపీఐ కార్యాలయంలో జిల్లా కార్యవర్గ సమావేశం ఉదయం 10 గంటల నుండి సాయంత్రం వరకు, ఆగస్టు 5వ తేదీన ఉదయం 10 గంటలకు జిల్లా జనరల్ బాడీ సమావేశం నరసరావుపేట పట్టణంలోని ప్రకాష్ నగర్ లోని షాదీ ఖానాలో జరుగుతుందని సీపీఐ పల్నాడు జిల్లా కార్యదర్శి మారుతి వర ప్రసాద్ తెలిపారు. పల్నాడు జిల్లాలోని ఏడు నియోజకవర్గాల నుండి నియోజకవర్గ కార్యదర్శులు, మండల కార్యదర్శులు బాధ్యత తీసుకొని పార్టీ శాఖ కార్యదర్శులు సభ్యులందరినీ 5వ తేదీ జిల్లా జనరల్ బాడీ సమావేశంలో పాల్గొని జయప్రదం చేయ వలసిందిగా కోరారు.సమావేశానికి సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి కామ్రేడ్ ముప్పాళ్ళ నాగేశ్వరరావు, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ జంగాల అజయ్ కుమార్ కామ్రేడ్, రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కేవీవీ ప్రసాద్ హాజరవు తారని, కావున సభ్యులందరూ సకాలంలో హాజరై విజయవంతం చేయవలసిందిగా కోరారు.

### గ్యాస్ వినియోగదారులకు న్యాయం

విశాలాంధ్ర-వినుకొండ : గ్యాస్ వినియోగదారుల పక్షాన భారత కమ్యూనిస్టు పార్టీ చేసిన పోరాటం ఫలితంగా బుధవారం పల్నాడు జిల్లా కలెక్టర్ ఆదేశాలతో గ్యాస్ కంపెనీలపై ఎంక్వయిరీ నిర్వహించడం జరిగిందని భారత కమ్యూనిస్టు పార్టీ సీపీఐ వినుకొండ పట్టణ కార్యదర్శి ఉలవలపూడి రాము తెలిపారు. గత 20 రోజు లుగా భారత కమ్యూనిస్టు పార్టీ సీపీఐ గ్యాస్ వినియోగ దారుల వద్ద గ్యాస్ కంపెనీ యాజమాన్యం కెవైసి పేరుతో అక్రమంగా డబ్బులు వసూలు చేస్తున్నారని, అదేవిధంగా కొన్ని గ్యాస్ కంపెనీలు రిఫిల్లింగ్ చేసి గ్యాస్ వినియోగ దారులను మోసం చేస్తున్నారని, ప్రతి గ్యాస్ ఆటో వెంట కాటాను పెట్టి గ్యాస్ వినియోగదారులకు కాటా వేసి సిలిండర్ ఇచ్చే విధంగా చూడాలని గౌరవ పల్నాడు జిల్లా కలెక్టర్‌కి వినతి పత్రం గ్రీవెన్స్‌లో ఇవ్వడం జరిగింది. దానిపై స్పందించిన కలెక్టర్ పల్నాడు జిల్లా డీఎస్ఓకి ఎంక్వయిరీ చేయాల్సిందిగా ఆదేశాలు ఇవ్వడం జరిగింది. డి.ఎస్.ఓ ఆదేశాల మేరకు బుధవారం వినకొండకి సివిల్ సప్లై అధికారులు వచ్చి సీపీఐ ఇచ్చిన ఫిర్యాదు పై ఎంక్వయిరీ చేయడం జరిగింది. ఉలవలపూడి రాము మాట్లాడుతూ సీపీఐ పార్టీ ఇచ్చిన ఫిర్యాదు పై వెంటనే స్పందించిన పల్నాడు జిల్లా కలెక్టర్‌కి ప్రజల పక్ష నా ధన్యవాదాలు తెలిపారు. అదేవిధంగా ఒక సమస్యపై వెంటనే స్పందించిన పల్నాడు జిల్లా సివిల్ సప్లై అధికారి డిఎస్ఓకి వినియోగదారుల పక్షాన ధన్యవాదాలు తెలిపారు. వినియోగదా రులు గమనించి మీ హక్కును మీరు ఉపయోగించుకోవాలని ఉలవలపూడి రాము కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు పిన్ని బోయిన వెంకటేశ్వర్లు, పొట్లూరి వెంకటేశులు, కొప్పరపు మల్లికార్జున, షేక్ యూనిస్, తదితరులు పాల్గొన్నారు.

### భరతమాత, రంగా విగ్రహాల ఏర్పాటుపై సమీక్ష

విశాలాంధ్ర-తాడేపల్లి : జగన్‌మోహన్ రెడ్డి ప్యాలెస్‌కు అడ్డుగా ఉందని రెండు సంవత్సరాల క్రితం భరతమాత విగ్రహాన్ని, ఉండవల్లి సెంటర్‌లో 8 సంవత్సరాల క్రితం రోడ్డు విస్తరణలో భాగంగా రంగా విగ్రహాన్ని తొలగించిన విషయం అందరికీ తెలిసిందే. గురువారం ఈ రెండు విగ్రహాలకు అనువైన ప్రదేశాల కోసం మున్సిపల్ అధికారి డీసీపీ అశోక్ కుమార్, తాడేపల్లి తెలుగుదేశం టౌన్ అధ్యక్షులు వెంకటరావుతో కలిసి సమీక్షించారు. ఈ సందర్భంగా వెంకటరావు మాట్లా డుతూ తాడేపల్లిలో మాజీ సీఎం జగన్‌మోహన్ రెడ్డి ప్యాలస్ కోసం భరతమాత విగ్రహాన్ని తొలగించడం దారుణమని... అదే విగ్రహాన్ని ఇప్పుడు రోడ్డు మధ్యలో నెలకొల్పి ఈ రోడ్డుకు భరతమాత రోడ్డు అని నామకరణం చేయాలని నారా లోకేష్ దృష్టికి తీసుకువెళ్తామని అన్నారు. నారా లోకేష్ చొరవతో త్వరలో తాడేపల్లి టౌన్ రూపురేఖలు మారిపోతాయని, దానికి ఉదాహరణే భరతమాత విగ్రహం, అలాగే ఉండవల్లి సెంటర్ జంక్షన్ అభివృద్ధి అని అన్నారు. మరో 30 రోజుల్లో యువ నాయకుడు లోకేష్ మార్క్ అభివృద్ధి తాడేపల్లితో పాటు మంగళగిరి నియోజకవర్గం మొత్తం చూస్తారని అన్నారు. అలాగే 2016లో ఉండవల్లి సెంటర్‌లో తొలగించిన రంగా విగ్రహాన్ని తిరిగి నిర్మించుకోవడానికి కాపు జాగృతి సమర్పించిన పిటిషన్‌కు స్పందిస్తూ విగ్రహానికి అనువైన ప్రదేశాన్ని మున్సిపల్ అధికారులు సందర్శించారు. ఉండవల్లి సెంటర్‌లోని వర్క్ షాప్‌కి వెళ్లే దారిలో గల సచివాలయం ఎదురుగా రంగా విగ్రహం ఏర్పాటుతో సహా ఉండవల్లి సెంటర్ జంక్షన్‌ను నెల రోజుల్లో అభివృద్ధి చేస్తామని టౌన్ ప్లానింగ్ అధికారులు హామీ ఇచ్చారు.

### నారా రోహిత్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-మంగళగిరి : ప్రముఖ సినీ హీరో నారా రోహిత్ జన్మదిన వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం ప్రధాన ముఖద్వారం వద్ద నారా రోహిత్ అభిమాన సంఘం ఆధ్వర్యంలో వర్సిటీ ఉద్యోగులు, పరిశోధకులు, విద్యార్థులు, అభిమానులు ఆనందంగా రోహిత్ బర్త్ డే వేడుకలను నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా జన్మదిన కేక్ కట్ చేశారు. హీరో రోహిత్‌ను ఆదర్శంగా తీసుకొని విద్యార్థులు, యువత అన్ని రంగాలలో రాణించాలని కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన నిర్మాత అట్లూరి నారాయణరావు పిలుపునిచ్చారు. సుమారు 600 మందికి అన్నదాన కార్యక్ర మాన్ని నిర్వహించారు. టీడీపీ అనుబంధ సంఘాల సమన్వయకర్త డాక్టర్ మండూరి వెంకట రమణ, వర్సిటీ పీజీ పరీక్షల కోఆర్డినేటర్ ఆచార్య సుబ్బారావు పాల్గొన్నారు.

### డయేరియా పై అవగాహన

విశాలాంధ్ర- తెనాలి : జల జీవన్ మిషన్ గుంటూరు జిల్లా డీపీ ఎంయూ ఆధ్వర్యంలో గురువారం తెనాలి మండలం, అంగలకుదు గ్రామంలో జిల్లా ప్రజా పరిషత్ పాఠశాలలో డయేరియాపై అవగాహన కార్యక్రమం జరిగింది. జల జీవన్ మిషన్ కోఆర్డినేటర్ సంగీత్ మాట్లాడుతూ డయేరియా రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను గురించి వివరించారు. పరిసరాలతో పాటు వ్యక్తిగత పరిశుభ్రత ప్రాముఖ్యతను వివరించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అనురాధ, మెడికల్ ఆఫీసర్ హనిఫ్, యంఎల్‌హెచ్‌పి కీర్తి, మండల కోఆర్డినేటర్ దివ్య, సచివాలయ సిబ్బంది, ఐసిడిసి సూపర్‌వైజర్ వెంకటలక్ష్మి, వైద్యారోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### అల్పాహారం అందజేత

విశాలాంధ్ర-పొన్నూరు : లయన్స్ క్లబ్ ఆఫ్ ఫ్రెండ్లీ వాకర్స్ ఆధ్వర్యంలో స్థానిక షిరిడి సాయి మందిరం ఆవరణలో అనాధలకు ఉదయపు అల్పాహారము అందజేశారు. ఈ సందర్భంగా దాత లయన్ కోట వెంకటేశ్వర్లు మాట్లాడుతూ అన్ని దానాల కన్నా అన్నదానం మిన్న అని, ఆకలితో ఉన్నవారికి ఆహారం అందించేందుకు ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. అన్నదాన కార్యక్రమం చేయడం ద్వారా ఎంతో సంతృప్తిని కలిగిస్తుందని ఆయన తెలిపారు. ఆకలితో ఉన్నవారికి ఆహారం అందించడం గొప్ప కార్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో లయన్ కె.నరసింహ చారి, లయన్ కె.కిషోర్, లయన్ ఏ.ఓంకారనాథ్, లయన్ శర్మ, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

### హాస్పిటల్ అభివృద్ధికి సహకరించండి

విశాలాంధ్ర-సత్తెనపల్లి : ప్రభుత్వ వైద్యశాల అభివృద్ధికి సహకరించాలని సత్తెనపల్లి శాసనసభ్యులు కన్నా లక్ష్మీనారాయణ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. గురువారం అయన మాట్లాడుతూ సత్తెనపల్లి ప్రభుత్వ హాస్పిటల్ అభివృద్ధి గురించి వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్‌ని ప్రత్యేకంగా కోరారు.త సత్తెనపల్లి ఏరియా ఆసుపత్రి అభివృద్ధికి సహకరిం చాలని, 100 పడకల ఆసుపత్రిగా గత టీడీపీ ప్రభుత్వంలోనే తీర్మానం చేశారని, ఇప్పు డైనా ఆచరణలో పెట్టాలన్నారు. హాస్పిటల్‌లో సౌకర్యాల లేమి పీడిస్తుందని, సత్తెనపల్లిలో ఉన్న ప్రభుత్వ వైద్యశాలలో ఉండవలసిన అన్ని సౌకర్యాలు లేక నియోజకవర్గ ప్రజలు ఆనారోగ్య సమస్యలపై అత్యవసరమైన వైద్యం కోసం గుంటూరు, నరసరావుపేట, స్థానికంగా ఉన్న ప్రైవేటు హాస్పిటల్స్‌కు పరుగెత్తవలసి ఉంటుందని చెప్పారు. సామాన్య ప్రజలపై ఆర్థిక భారంతోపాటు ప్రయాసకు కూడా గురికావలసివస్తుందని చెప్పారు. ఆసుపత్రికి ఉన్న సమస్యలు పరిష్కరించి అభివృధి చేస్తే నియోజకవర్గ ప్రజలకు మేలు చేకూరుతుందని అన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వం తరపున వెంటనే అభివృద్ధికి కృషి చేస్తానని మంత్రి సత్యకుమార్ హామీ ఇచ్చినట్లు తెలిపారు.

### రాజధానిలో ఘంటసాల విగ్రహం ఏర్పాటు చేయాలి

విశాలాంధ్ర-మంగళగిరి : నవ్యాంధ్ర రాజధానిలో ఘంటసాల విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని నవ్యాంధ్ర రాజధాని అమరావతి ఘంటసాల విగ్రహ సాధన కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు వెంకటేశ్వర రెడ్డి, చింతకాయల చిట్టిబాబులు కోరారు. ఊరురా జన విజ్ఞానం ఆల్ ఇండియా ఘంటసాల చైతన్య వేదిక నవ్యాంధ్ర రాజధాని అమరావతి ఘంటసాల విగ్రహ సాధన కమిటీ సంయుక్త ఆధ్వర్యంలో మంగళగిరి ఐబీఎన్ భవన్ ప్రెస్ క్లబ్‌లో గురువారం జరిగిన మీడియా సమావేశంలో నవ్యాంధ్ర 'రాష్ట్ర ప్రభుత్వానికి మూడు విజ్ఞప్తులు' వినతిపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర విభజన జరిగి 10 ఏళ్లు అయినా రాష్ట్ర రాజధాని నిర్మాణం జరగలేదు కానీ ప్రస్తుతం నూతన ంగా కేంద్రంలో రాష్ట్రంలో ఏర్పడిన ప్రభుత్వాలు నవ్యాంధ్ర రాజధాని అమరావతి పునర్నిర్మాణానికి రూ.15 వేల కోట్లు నిధులు కేటాయించటం, పోలవరం ప్రాజెక్ట్, పరిశ్రమలు ఇండస్ట్రియల్ కారిడారు, నిరుద్యోగులకు ఉద్యోగ కల్పన, అసెంబ్లీలో చర్చలు అభివృద్ధికి అడుగులు పడటం పట్ల ఆయన హర్షం వ్యక్తంచేశారు. నవ్యాంధ్ర రాజధాని అమరావతిలో 25 అడుగుల ఘంటసాల విగ్రహాన్ని, కళాక్షేత్రాన్ని ఏర్పాటు చేయాలని, నటరత్న ఎన్టీఆర్, పద్మశ్రీ ఘంటసాలకు భారతరత్న ప్రకటించాలని, హైదరాబా దులో ట్యాంక్ బండ్ నిర్మించిన విధంగా కృష్ణా నదికి ఇరువైపులా తెలుగుజాతి మహోన్నత వ్యక్తులు, స్వాతంత్ర సమరయోధులు, కవులు, రచయితలు, కళాకారులు, నటులు విగ్రహాలు ఏర్పాటు చేసి పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయాలని, ఈ మూడు విజ్ఞప్తులను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకు వచ్చారు. ఈ సమావేశంలో నవ్యాంధ్ర రాజధాని అమరావతి ఘంటసాల విగ్రహ సాధన కమిటీ కార్యదర్శి చింతకాయల చిట్టిబాబు, గాయకురాలు కంచర్ల రాజ్యం తదితరులు పాల్గొన్నారు.

### 75 అడుగుల జాతీయ జెండాతో ర్యాలీ

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : కార్గిల్ యుద్ధం జరిగి 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా జిల్లా యువ మోర్చా అధ్య క్షులు మైలా హరికృష్ణ ఆధ్వర్యంలో గుంటూరు నగరంలో కాగడాల ప్రద ర్శన, 75 అడుగుల జాతీయ జెండాతో ర్యాలీ నిర్వహిం చారు. ముఖ్యఅతిథిగా హజరైన బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షులు మిట్ట వంశీకృష్ణ ఎంతోమంది సైనికుల ప్రాణ త్యాగమే నేడు మనమందరం స్వేచ్ఛ వాయువుల్ని పీల్చుకుంటున్నామని అన్నారు. అనంతరం యువ మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యులు రోహన్ సైగల్ ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు వనమా నరేంద్ర కుమార్, జనసేన అధ్యక్షులు గాదె వెంకటేశ్వర్లు, పాటిబండ్ల రామకృష్ణ, నవనీత్ కృష్ణా రెడ్డి, శ్రీనాద్, అశోక్ రెడ్డి, కొక్కెర శ్రీనివాస్ యాదవ్, చరక కుమార్ గౌడ్, చెరుకూరి తిరుపతిరావు, యశ్వంత్, సమత, బాలకొటయ్య, గోపి, ఫణి కృష్ణ, జాబిలి శ్రీనివాస్, ఈశ్వర్ గౌడ్, తిరుపతి ప్రభుదాస్, నాగ గోపి, నాని, రాజా, గంగాధర్, జంధ్యాల రామలింగ శాస్త్రి, పద్మనాభం, వరికూటి వీర సుధాకర్, అప్పిశెట్టి రంగా, రామకృష్ణ, బిలాల్, కోలా రేణుక దేవి, లాలా స్వాతి, షేక్ సాంబశివరావు, లంక రవి, సురేష్ జైన్, మాదల సురేష్, తదువై రామకృష్ణ, దారా అంబేద్కర్, జితేంద్ర గుప్తా పాల్గొన్నారు.

### నేడు 'కోనో కార్పస్, పర్యావరణం'పై సమావేశం

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : స్థానిక రామన్నపేట 1వ లైనులో ఉన్న జనచైతన్య వేదిక ప్రాంగణంలో ఈ నెల 26, ఉదయం 11 గంటలకు 'కోనో కార్పస్ (దుబాయ్ మొక్క), పర్యావరణం'పై సమావేశం జరుగుతుందని జనచైతన్య వేదిక కార్యాలయ సెక్రటరీ చోట అబ్దుల్ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి మాజీమంత్రి డొక్కా మాణిక్యవర ప్రసాద్, జనచైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి, ప్రముఖ విద్యావేత్త కన్న మాష్టార్, జలీల్ అహ్మద్, నేస్తం వ్యవస్థాపకులు టి.ధనుంజయ రెడ్డి, నేస్తం సహ వ్యవస్థాపకులు పాల్గొని మాట్లాడనున్నట్లు ఆయన చెప్పారు.

### చుండూరుకు బస్సు సౌకర్యం కల్పించండి

విశాలాంధ్ర- తెనాలి : చుండూరు, ఆలపాడు మండూరు గ్రామాలకు బస్సు సౌకర్యం కల్పించాలని ప్రజల తరఫున గురువారం తన్నీరు ఛారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు తన్నీరు శివశంకర్ తెనాలి బస్ స్టేషన్ డియం రాజశేఖర్‌కు వినతిపత్రం అందించారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాలు మండల కేంద్రం చుండూరులో ఉండటం వలన వెళ్ళడానికి బస్సు సౌకర్యం లేకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని చుండూరుకు బస్సు సౌకర్యం కల్పించాలని కోరారు. డియం రాజశేఖర్ వెంటనే స్పందించి రూట్‌ను పరిశీలించి బస్ సర్వీస్ ప్రారంభిస్తామని తెలిపారు. కార్యక్రమంలో యం.వెంకటేష్, హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

### సచివాలయంలో సీఎం, డిప్యూటీ సీఎం ఫోటోలు ఏర్పాటు

విశాలాంధ్ర-దుర్గి: దుర్గి గ్రామ సచివాలయంలోకార్యదర్శి టి.క్రిష్ణ నేతృ త్వంలో సీఎం చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఫోటోలను ఏర్పాటు చేశారు. ప్రభుత్వ కార్యాలయాల్లో సీఎం ప్రక్కన డిప్యూటీ సీఎం ఫోటోలు పెట్టాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాలు మేరకు గ్రామ సచివాలయంలో ఫోటోలు ఏర్పాటు చేశారు.

### ప్లాస్టిక్, చెత్త వ్యర్థాలను సంపద కేంద్రాలకు తరలించాలి

విశాలాంధ్ర-దుర్గి: గ్రామాల్లో ఉన్న ప్లాస్టిక్, చెత్త వ్యర్థాలను సంపద సృష్టి కేంద్రాలకు తరలించి వర్మీ కంపోస్టు తయారు చేసుకోవాలని ఇన్‌ఛార్జీ ఎంపీడీఓ జి.ఎల్ఎన్ గుప్తా అన్నారు. గురువారం దుర్గి, ముటుకూరు, తేరాల, నెహూనగర్ తండా గ్రామాల్లో స్వచ్ఛభారత్, జలజీవన్ మిషన్ ఆధ్వర్యంలో గ్రామసభలు నిర్వహించారు. ప్రతి గ్రామంలో నూరుశాతం మరుగుదొడ్లు ఉండేవిధంగా చూసుకోవాలని అన్నారు. ప్రతి ఇంటికి మంచినీటి కుళాయిలు కల్పించాలని సూచిం చారు. వర్షాలు పడుతున్న కారణంగా వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని, జాగ్రత్తలు పాటించాల న్నారు. ఈకార్యక్రమంలో ఇన్‌ఛార్జీ సర్పంచి అందుగుల సాలమ్మ, ఏఓ శివప్రసాద్, కార్యదర్శి క్రిష్ణ, సచివాలయ సిబ్బంది, పాల్గొన్నారు.

### జనసేన సభ్యత్వ నమోదు

విశాలాంధ్ర-దుర్గి : మండల కేంద్రమైన దుర్గి బుడగజంగాల కాలనీలో గురువారం జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వ నమోదు విజయవంతంగా జరిగిందని ఆ పార్టీ గ్రామ అధ్యక్షులు రుద్రాల రవి తెలిపారు. దీనిలో భాగంగా కాలనీవాసులు మహిళలు, యువకులు ఎక్కువ సంఖ్యలో విచ్చేసి సభ్యత్వం చేయించుకోవడానికి ముందు కొచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ శ్రేణులు సూరె సుబ్రహ్మణ్యం, సూరె సుధీర్, కోరే నాగరాజు, బుడగజంగాల రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దిరాజు, కప్పెర చిన్న నాగేశ్వరరావు, రేవల్లి అల్లూరయ్య, రేవల్లి సైదులు తదితరులు ఉన్నారు.

### సురక్షితమైన నీటిని తాగాలి

విశాలాంధ్ర-నూజెండ్ల: ఫ్లోరోసిస్ వ్యాధిపై విద్యార్థులకు, గ్రామ ప్రజలకు అవగాహన కార్యక్రమాన్ని ఎంపీటీసీ ఎఫ్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ కె.గిరిధర్ కుమార్ మండలంలోని కొండలరాయుని పాలెం గ్రామంలో గల ఎంపీపీ పాఠశాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మనం త్రాగే నీరు తీసుకునే ఆహార పదార్థాల్లో ఫ్లోరైడ్ 1.5శాతం అధికంగా ఉన్నందున ఈ వ్యాధి బారిన పడుతున్నా రని అన్నారు. దీని నివారణకు క్యాల్షియం అధికంగా ఉండే ఆహార పదార్థాలు పాలు గుడ్లు విటమిన్ సి, విటమిన్ ఈ, కూరగాయలు, పండ్లు ఎక్కువగా తీసుకోవాలని అన్నారు. సురక్షితమైన కాచి చల్లార్చిన నీటిని త్రాగాలని సూచించారు. ఈ వ్యాధి బారిన పడిన వారికి అవసరమైన రకరకాల పరికరాలను, కిట్లును అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యా యులు కె.వి కృష్ణారావు, సిహెచ్ఓ బి.మస్తాన్, ఏఎన్ఎం జయ, గ్రామ పెద్దలు, ఆశా కార్యకర్తలు సుకన్య, రత్న, భాస్కర్, రాణి పాల్గొన్నారు.

### రేణుక అంకమ్మ తల్లికి సారే సమర్పణ

విశాలాంధ్ర-పెదకూరపాడు : మండల కేంద్రమైన పెద కూరపాడులో గురువారం కొలువుదీరిన రేణుక అంకమ్మ తల్లికి ఆషాడ మాసం పురస్కరించుకొని భక్తిశ్రద్ధలతో ప్రముఖ కళాకారుడు కోలాటం మాస్టారు బ్రహ్మం ఆధ్వర్యంలో పెదకూరపాడు పురవీధుల్లో మహిళలచే కోలాటం నృత్యం చేస్తూ రేణుక అంకమ్మ తల్లికి సారే సమర్పించారు. అనంతరం విచ్చేసిన భక్తులకు తీర్థప్రసాదాలతో పాటు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రేణుక అంకమ్మ తల్లి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

### ఫొటోగ్రాఫర్లకు సోనీ వర్క్‌షాప్‌కు ఆహ్వానం

విశాలాంధ్ర-పొన్నూరు : పొన్నూరు ఫొటోగ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియే షన్ తరపున అందరూ ఫొటోగ్రాఫర్, వీడియో గ్రాఫర్‌ల కోసం ఈ నెల 27న ఉదయం 10.30 గంటలకు స్థానిక షరాఫ్ బజార్‌లోని పల్సెస్ మర్చంట్ అసోసియేషన్ హాలులో సోనీ వారి ఆధ్వర్యంలో వర్క్ షాప్ నిర్వహిస్తున్నట్లు అసోసియేషన్ అధ్యక్షులు మొహమ్మద్ జిలాని పేర్కొన్నారు. ఫొటోగ్రాఫర్లు, వీడియో గ్రాఫర్లు ఈ కార్యక్రమానికి హాజరై సద్వినియోగం చేసుకోవాల్సిందిగా ఆయన కోరారు. అందరూ ఫొటోగ్రాఫర్, వీడియో గ్రాఫర్లకు ప్రవేశం ఉచితమని, అందరూ సద్వినియోగం చేసుకోగలరని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సోనీ కంపెనీ వారు మారుతున్న కాలానుగుణంగా ప్రవేశపెట్టిన కెమెరాలు వాటి పనితీరుపై అవగాహన కల్పిస్తారని ఆయన తెలిపారు.

**LOSS OF PASSPORT**

I, **DEVARAI HARENDRA KUMAR** S/o. **SHESHAIAH** R/o. **KUMMARIPALEM** Village, Vinukonda Mandal, Guntur (Palnadu) District, A.P. I lost my Passport **No.S7632078** (issued at Vijayawada on **22-10-2018**) while traveling from **KUMMARIPALEM** to **VINUKONDA** for xerox copies on **02-07-2024**. If anybody finds it, please inform me.

**టైటిల్‌డీడ్ పట్టాదారు పాసుపుస్తకం పోయినది.**

పల్నాడు జిల్లా, అమరావతి(మం), లింగాపురం గ్రామానికి చెందిన సూరినేని మంగారావు, S/o. గోపయ్యకు చెందిన పట్టాదారు పాసుపుస్తకం ఖాతా నెం.2060, డి.నెం.456-1బిలో గల 0.60 సెంట్ల కు సంబంధించిన టైటిల్ డీడ్ పట్టాదారు పాసు పుస్తకం ది.05-06-2024న పనుల నిమిత్తం లింగాపురం గ్రామం నుండి బైక్‌పై అమరావతి వస్తు చుండగా మార్గమధ్యలో పోయినది. దొరికిన వారు ఈ క్రింది అడ్రస్‌కు అందజేయగలరు.

**సూరినేని మంగారావు,** S/o. గోపయ్య,
లింగాపురం గ్రామం, అమరావతి(మం), పల్నాడుజిల్లా, ఫోన్: 9618524048